Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com  సంపుటి :2  సంచిక: 69  హైదరాబాద్  01 ఆదివారం డిసెంబర్ 2024  పేజీలు: 8




## రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ

# సిద్ధమా?



- రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే
- ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, నవంబర్ 30 (తెలంగాణవీణ):**

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు.

## కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

జనవరి 13 నుంచి మహా కుంభమేళా

1,225 ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు రైల్వే శాఖ వెల్లడి

**ప్రయాగ్‌రాజ్, నవంబర్ ఓ.0(తెలంగాణవీణ):**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో వచ్చే ఏడాది జరగనున్న మహా కుంభమేళాకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేశ విదేశాల నుంచి భక్తులు, సాధువులు సహా దాదాపు 40 కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళాను నిర్వహించనున్నారు. ఈ జాతర కోసం ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. ప్రయాగ్ రాజ్ కు 140 సాధారణ రైళ్లు నడుస్తూ ఉంటాయి. అయితే ఈ మహా కుంభ మేళా సమయంలో.. ఆరు ప్రధాన పండగల సమయంలో రైల్వే శాఖ 1,225 ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు వెల్లడించింది. ప్రయాగ్ రాజ్ లో స్నానం చేసి అనంతరం అయోధ్య, కాశీని సందర్శించాలనుకునే యాత్రికుల కోసం ప్రయాగ్‌రాజ్, ప్రయాగ్, అయోధ్య, వారణాసి, రాంబాగ్ మొదలైన ప్రధాన స్టేషన్‌లలో

ఈ రైళ్ళు ఆగే విధంగా తమ సేవలను ప్రయాణీకుల సౌకర్యం కోసం అందించే విధంగా రైల్వే సిబ్బంది ఆలోచిస్తుందని రైల్వే ప్రతినిధి తెలిపారు.



## బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు

వివరాలు 2లో



రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ - కేసీఆర్

సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ - మరిచిపోరు

: మాజీ మంత్రి హరీశ్‌రావు

ఎంపీ హెూదాలో తొలిసారి వయనాడ్‌కు

# ప్రియాంక

## ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**తిరువనంతాపురం,నవంబర్ 30 (తెలంగాణవీణ):**

ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హెూదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

2లో

- కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి
- భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం
- భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం
- 9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు
- 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటన



మొదటి పేజీ తరువాయి

# రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?

రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నదు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. “నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది,” అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. “ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు,” అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. “వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే” అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. “గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం,”

మొదటి పేజీ తరువాయి

# కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

చిత్రకూట్ సందర్శించాలనుకునే యాత్రికుల కోసం, ఝాన్సీ, బందా, చిత్రకూట్, మాణిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్, ఫతేపూర్, గోవింద్‌పురి , ఒరాయ్‌లను కవర్ చేసే మరో రింగ్ రైలు సర్వీస్ ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. ఈ 1,225 ప్రత్యేక రైళ్లలో.. 825 తక్కువ మార్గాల్లో నడప నుండగా.. 400 స్పెషల్ ట్రైన్స్ దూర ప్రాంతాల కోసం రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఇప్పుడు నడప నున్న రైళ్ళ సంఖ్య 2019 సమయంలో నడిచిన రైళ్ల కంటే దాదాపు 177 శాతం ఎక్కువ అని చెప్పారు. అప్పుడు 533రైళ్ళు తక్కువ దూరంలో నడపగా.. 161 దూరంలో ప్రయాణించే రైళ్ళు నడిపిమ్చినట్లు రైల్వే ప్రతినిధి తెలిపారు.

# ఏమిటీ ఫెంగల్? ఎందుకు ఈ అలజడి?

తపాను పేరు చెబితే వణికిపోతాం. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధమైంది. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడించారు. పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత దీని వల్ల 7 రాష్ట్రాల్లో వినాశనం కలగవచ్చు. ఈ క్రమంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలు, స్కూళ్లను మూసివేశారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచనలు జారీ చేశారు.ఈ తుపాను నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. శనివారం తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలు, కళాశాలలు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భారతదేశాన్ని ప్రభావితం చేసే రెండవ తుఫాను ఇది

కావడం విశేషం. అంతకుముందు అక్టోబర్ చివరి రోజుల్లో తుపాను దానా వచ్చింది. ఇది ఒడిశా, మహారాష్ట్రలో విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు నవంబర్ నెలలో ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. దీని కారణంగా ప్రస్తుతం మొత్తం 7 రాష్ట్రాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో తమిళనాడు, పుదుచ్చేరి ప్రభుత్వాలు సహాయ శిబిరాలు ఏర్పాటు చేశాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ఈ నగరాల్లో ఎలాంటి పరీక్షలు లేదా కోచింగ్ తరగతులు ఉండవు. తమిళనాడు ప్రభుత్వం నవంబర్ 30 మధ్యాహ్నం నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్ , పాత మహాబలిపురం రోడ్ సహా ప్రధాన రహదారులపై ప్రజా రవాణా సేవలను నిలిపివేసింది. బీచ్‌కి దగ్గరగా వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసివేయ బడతాయి. ÷ంగల్ తుపాను సంభవించిన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా నవంబర్ 30న తమ ఉద్యోగులను ఇంటి నుంచి పని చేసేందుకు అనుమతించాలని ఐటీ కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,229 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో ఇప్పటి వరకు 164 కుటుంబాలకు చెందిన 471 మందిని సహాయక కేంద్రాల్లో ఉంచారు. చెన్నై, కడలూరు, మైలదుత్తురైలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు మోటార్ పంపులు, జనరేటర్లు, పడవలతో సహా అవసరమైన పరికరాలను కూడా మోహరించారు.ఫెంగల్ ప్రభావంతో తమిళనాడుతో పాటు ఏపీలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు. !



మొదటి పేజీ తరువాయి

# తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

**చెన్నై, నవంబర్ 30(తెలంగాణవీణ):**

ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీంఎ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను “ఫెంజాల్” గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. . తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణామలై, వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, హేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, నవంబర్ 30 (తెలంగాణవీణ):**

ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి


# బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్

కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. “నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది,” అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. “ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు,” అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. “వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే” అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. “గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం,” అని అన్నారు.

# బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

**ఢాకా, నవంబర్ 30 (తెలంగాణవీణ):**

ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది. అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిరసన దీక్ష

**తెలంగాణ వీణ- చేగుంట నవంబర్ 30**

సమగ్ర శిక్ష ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలని చేగుంట మండల వనరుల కేంద్రం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు, టి ఎస్ ఎస్ యు ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నిరసన దీక్ష చేపట్టారు.సమగ్ర శిక్ష ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఎస్ ఎస్ ఏ చేగుంట, నార్సింగ్ సి ఆర్ పి లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐ ఈ ఆర్ పి పి టి ఐ లు ఈ నిరసన దీక్షలో పాల్గొన్నారు.సమగ్ర శిక్ష మండల అధ్యక్షులు పులి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తమకు ఇచ్చిన హామీని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్,సంతోష్ రెడ్డి ,శ్రీనివాస్,బాలాగౌడ్, సౌజన్య,సుజాత తదితరులు పాల్గొన్నారు.



# యూత్ డే గోడ పత్రికను ఆవిష్కరణ

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి అండ్ విద్యార్థి జన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్ర వీరన్న ఆధ్వర్యంలో, మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా, డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ యూత్ డే సదస్సు గోడ పత్రికను, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్థంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించింది. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, నిరుద్యోగులను తయారు చేసింది. కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుంది. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఎస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞత తెలుపుతున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి,గిరి నాయుడు,రాజు ముదిరాజ్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




# నివాళి అర్పించిన ఏం ఎల్ ఏ భీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

మోటకొండూరు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూమండ్ల ఐలయ్య తల్లి భూమండ్ల ఎట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆమె మృతహదేనికి పూలమాల వేసి నివాళులర్పించారు.






# ముదిరాజ్ సంఘ భవనం శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**తెలంగాణవీణ - కూకట్ పల్లి....**

బాలానగర్ డివిజన్ లోని ఇంద్ర నగర్ లో, నూతనంగా ఏర్పాటు చేస్తున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణాన్ని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, డివిజన్లో ముదిరాజ్ సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా, భవన నిర్మాణం చేపట్టుకోవడం ఆనందంగా ఉందని, సంఘ సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బాలనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలస్వామి, జనరల్ సెక్రెటరీ రాఘవేంద్ర, కోశాధికారి యు.స్వామి, సలహాదారులు బంగారయ్య, పిట్ల రాజు , రాజులు, స్వాతి ముదిరాజ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.





## నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్ కు

# ఘన సన్మానం

**హైదరాబాద్, తెలంగాణ వీణ...**

యాదాద్రి జిల్లా మోత్కూర్ మార్కెట్ కమిటీకి నూతన ఛైర్మన్ గా నూనె ముంతల విమల వెంకటేశ్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కొలుకొండ యాదగిరి, హజ్ కమిటీ సభ్యుడు షార్పుదున్,దశరథ మార్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం విమల వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, యాదగిరి గౌడ్ లకు విమల వెంకటేశ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# కార్తీక మాసం స్వామి వారి నిత్య కళ్యాణం అంగరంగ వైభవం

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట కొండ పైన స్వామి వారికి అమ్మ వారీ కి వేద పండితులు వేదమంత్రాల సాక్షిగా కన్నుల పండుగ గా నిత్య కళ్యాణం జరిగింది ఈ కార్య క్రమం లో భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు .కార్తీక మాసం చివరి రోజు కావడంతో సత్యనారాయణ స్వామి వ్రతము లో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు







# చేగుంట మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు తో రైతు పండగకు కలిసి బయలుదేరిన రైతులు

**తెలంగాణ, వీణ చేగుంట నవంబర్ 30**

చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ రైతు పండగ కార్యక్రమానికిచేగుంట మండల కాంగ్రెస్ కిసాన్ సేల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్.ఆధ్వర్యంలో చలో మహబూబ్ నగర్ రైతు పండుగ సభకు మండల అన్ని గ్రామాల రైతుతో కలిసి సభకు బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాసాయిపేట శ్రీనివాస్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్, బాల్ రెడ్డి ,సీనియర్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్, మోహన్ నాయక్,మద్దూరి రాజు సంతోష్ శేఖర్ రాజు మండల వ్యవసాయ అధికారి హెడ్ కానిస్టేబుల్ రాజు రైతులు పాల్గొన్నారు,





# కెర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత్ ఆరోగ్య శిబిరం

**తెలంగాణ వీణా హైదరాబాద్**

తర్నాక లోని సాయిబాబా ఆలయంలో కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కంప్ నిర్వశించారు. బి పి,షుగర్ దగ్గు.జ్వరం కంటి వ్యాధుల పన్ను సమస్యల వారికి టెస్టులు నిర్వహించి హసుత్రికి పంపిస్థామని,ఇప్పటివరకు ఈ నెలలో వెయ్యి మందికి పైగా టెస్టులు నిర్వహించామని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ రోహిత్ తెలిపారు.వైద్యులు డాక్టర్.అప్సర.అప్పు,వింద్య.పావని సృజన్.శ్రీకాంత్.అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.




# పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్

**హైదరాబాద్, తెలంగాణ వీణ..**

దళిత జన కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నాచారం వెస్లీస్కూల్లో (డిజెఎస్) దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్ చేతుల మీదుగా పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థులు అందరూ కష్టపడి చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా మంచి విద్యను బోధించాలని విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకు అందుకునేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు తాను ముందువరుసలో ఉంటానని హామీని ఇచ్చారు. స్కూల్ విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలైన తాను అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ రమేష్ తో పాటు వెస్లీ స్కూల్ హెడ్మాస్టర్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో (డి జె ఎస్) దళిత జన సమితి నాయకులు ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజిద్, ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, రవి మహేష్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.




# బోయిన్ పల్లి పల్లవి మోడల్ స్కూల్లో సందడిగా 28వ వార్షిక క్రీడోత్సవం









**హైదరాబాద్, తెలంగాణ వీణ...**

పల్లవి మోడల్ స్కూల్ బోయిన్ పల్లి పాఠశాల ప్రాంగణంలో 28వ, వార్షిక క్రీడాదినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రెసిడెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కృష్ణ కుమార్ మహేశ్వరి, కరాటే కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమ ఆటలతో, పాటలతో, నృత్యాలతో, యోగా విన్యాసాలతో, స్కాట్స్, గైడ్స్ స్కిట్ తో, డ్రిల్, టెడ్ టాక్ షో లతో తమ యొక్క ప్రతిభను కనబరుస్తూ అందరినీ అలరించారు. క్రీడల ద్వారా ఏకాగ్రత పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చని కృష్ణ కుమార్ మహేశ్వరి తన ప్రసంగం ద్వారా తెలిపారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తన ప్రసంగం ద్వారా తెలిపారు. పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమరయ్య ప్రసంగిస్తూ క్రీడలు ప్రతి మనిషిలో ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యాన్ని ఇస్తా అన్నారు. క్రీడల జీవితంలో సాటి లేనివిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పల్లవి మోడల్ స్కూల్ బోయిన్ పల్లి ప్రిన్సిపల్ రేణు చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ పూజ సక్సేనా, రీతూ సింగ్, ఆకుల రజిని, మరియం, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడ ల్లో ఎంతో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సంవత్సరానికి రోలింగ్ ట్రోఫీను గోదావరి హౌస్ ప్రథమ స్థానంలో, కావేరి హౌస్ ద్వితీయ స్థానం ను కైవసం చేసుకున్నారు. పల్లవి మోడల్ స్కూల్ బోయిన్ పల్లి అకాడమిక్ విద్యతో పాటు, వివిధ అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలపడం జరిగింది.

# జవహర్ నగర్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్..!

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం..

**తెలంగాణవీణ , జవహర్ నగర్:**

పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని జవహర్ నగర్ కు అవకాశం లభించింది. ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలన్నీ ఒకే ప్రాంగణంలోకి వస్తాయి. అయిదో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు విద్యార్థులుంటారు. ఈ స్కూల్ లో ఇంటర్నేషనల్ స్టాండర్స్‌తో ఇంగ్లీష్ మీడియం 12వ తరగతి వరకు బోధన అందించనున్నారు. ఇందులో భాగంగానే జవహర్ నగర్ పరిధిలోని సర్వే నంబర్ 706లో సుమారు 25 ఎకరాల ప్రభుత్వ స్థలంలో భవన నిర్మాణం చేసేందుకు పరిశీలన జరుగుతోంది.

**సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం**

మేడ్చల్ జిల్లాకు కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూలు జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని పలువురు నేతలు పేర్కొన్నారు. సీఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి






కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, జవహర్ నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్లు రాజ్ కుమార్,శారద, పల్లపు రవి కుతాడి సాయి, కుతాడు శ్రీకాంత్, ప్రేమల శ్రీనివాస్, గొడుగు వేణు, జమాల్పూర్ నవీన్, గుండ్రాతి లక్ష్మీ, లావణ్య సతీష్ గౌడ్, కోఆప్షన్ శ్వేతా ముఖేష్, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సదానందం, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

## ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు

## వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

**హైదరాబాద్, నవంబర్ 30 (తెలంగాణవీణ):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు.



తెలంగాణ వీణ
జనరల్
01 ఆదివారం డిసెంబర్ 2024

# రామాజీపేట, తాళ్ల గూడెం గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట, తాళ్ల గూడెం గ్రామాల్లో చెరువులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామాజిపేట, తాళ్ల గూడెం గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.





# గంజి సూర్య నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఏం ఎల్ ఏ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

గంజి సూర్యనారాయణ బావ కస్తూరి ముత్యాల కృష్ణ కోరేళ్ళ గ్రామనివాసి యాక్సిడెంట్లో చనిపోవడం జరిగింది ఆలేరు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి భువనగిరి ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు



# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ గుండెపోటు తో మృతి...

**తెలంగాణవీణ, హైదరాబాద్**

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ (59) శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. చికత్స నిమిత్తం సైనిక్ పురిలోని పాలోమి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలోనే మృతిచెందారు. దీంతో అయన నివాసముండే యాప్రాల్ లో విఛాద చాయలు అలుముకున్నాయి. బాలమల్లేష్ మృతి చెందిన విషయం తెలియటంతో కమ్యూనిస్టు శ్రేణులతో పాటు వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాలమల్లేష్ ఆకస్మిక మృతి విషయం తెలిసినంతనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్, రాష్ట్ర నాయకులు జి. దామోదర్ రెడ్డి. దశరథ్, రొయ్యల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి శంకర్, మండల కార్యదర్శులు కిషన్, నర్సింహలు పాలోమి ఆస్పత్రికి హుటాహుటిన చేరి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలమల్లేష్ పార్థివదేహాన్ని ఆస్పత్రి నుండి యాప్రాల్లోని ఆయన స్వగృహానికి తరలించారు. ఆదివారం ఉదయం పార్థవదేహాన్ని హిమాయత్నగర్లోని సిపిఐ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి మధ్యాహ్నం వరకు సందర్శకుల పరామర్శల నిమిత్తం ఉంచి అంత్యక్రియలు చేస్తారని కుటుంబ సభ్యులు, పార్టీ వర్గాలు తెలిపాయి. బాలమల్లేష్కు భార్య వందన, కుమారుడు నిషాంత్, కుమార్తెనిఖితలు ఉన్నారు. 15 జూన్ 1966లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, ప్రస్తుత మేడ్చల్ జిల్లా యాప్రాల్ ప్రాంతంలో జన్మించిన బాలమల్లేష్ 1984లో సికింద్రాబాద్ లోని న్యూ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి, 1987 లో లక్తేకాపూల్లోని బాబూ జగజీవన్రాం జూనియర్ కాలేజిలో ఇంటర్, 1990లో అదే కాలేజిలో డిగ్రీ పూర్తి చేసిన అనంతరం పదాల రాంరెడ్డి లా కాలేజి నుండి 1992లో న్యాయవదిగా పట్టా పుచ్చుకొన్నారు .

**విద్యార్థి దశ నుండే ఏఐఎస్ఎఫ్ చేరి....**

విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ పట్ల ఆకర్షితులైన బాలమల్లేష్ 1984లోనే చేరి చురుకైన కార్యకర్తగా విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేసాడు. ఆయన అంకిత భావ కృషి ఫలితంగా గుర్తించి దక్కిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి హోదాలో 1998 వరకు విద్యార్థి సమస్యలపై పోరాటం చేసారు. ఆ తర్వాత 2004లో సిపిఐ పార్టీలో చేరి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పని చేస్తూ రాష్ట్ర సహాయ కార్యదర్శి హోదాలో కొనసాగిన ఆయన చివరి వరకు పార్టీ పటిష్టత కోసం జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేయటంతో పాటు కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా



వారికి అందుబాటులో ఉంటూ తలలో నాలుకయ్యారు.

**సామాజిక సేవలో...**

విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ కార్యకర్తగా, నాయకుడిగా విద్యార్థి సమస్యల పోరాటం చేసిన బాలమల్లేష్ సిపిఐ పార్టీలో చేరిన అనంతరం ఓ పక్క పార్టీ పటిష్టతకు కృషి చేస్తూనే అనేక సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తన సొంత నివాస ప్రాంతమైన యాప్రాల్లోనే కాకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే కార్యకర్తలకు చేదోడు వాదోడుగా నిలిచారు. ఉద్యోగ కల్పన కోసం వైద్య సౌకర్యాల కోసం, నిరుపేదలకు ఇళ్లస్థలాల ఇప్పించేందుకు ధర్నాలు, ఆందోళనలు నిర్వహించారు. చెంగిచెర్ల ప్రాంతంలో 3000 మందికి ఇళ్ల స్థలాలను ఇప్పించేందుకు ఆయన ఉద్యమించారు. అనేక ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహించిన బాలమల్లేష్ స్వస్థల ప్రాంతమైన యాప్రాల్లో పలువురికి ఆపదలో అవసరం ఉన్న వారికి ఆర్థిక సాయం సైతం అందించారు. కోవిడ్ సమయంలో బాక్డౌన్ సందర్భంగా ఆయన పలువురికి బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, మాస్కు, సానిటైజర్లను అందించారు. దీర్ఘకాలిక ప్రజా ఉద్యమాల్లో చెరగని ముద్ర వేసిన బాలమల్లేష్ కు ఓ కొడుకు, కుమార్తె ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీపీఐ కార్యదర్శిగా, అఖిల భారత రైతుసంఘం ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని భూపోరాటంలో ఆయన కీలక పాత్ర వహించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎన్.బాల మల్లేష్ అందరికీ సుపరిచితుడే. విద్యార్థి దశ నుండే ఏ ఐ ఎస్ ఎస్, ఏ ఐ వై ఎఫ్ విద్యార్థి, యువజన సంఘాలలో రాష్ట్ర స్థాయిలో పనిచేసి,సీపీఐ కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీల బాధ్యతలలో పనిచేసిన బాల మల్లేష్ అకాల మరణం జిల్లా ఉద్యమానికే కాకుండా రాష్ట్రానికి కూడా తీరని లోటని ఏఐవైఎఫ్ శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేసింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు బాల మల్లేష్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**ఏపీ సిపిఐ సంతాపం...**

కామ్రేడ్ బాలమల్లేష్ ఆకస్మిక మరణం పట్ల ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, ఏపీ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసుల సంతాపం తెలిపారు సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల్ మల్లేష్ హఠాన్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కే రామకృష్ణ, ఏఐటియుసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేషు తెలిపారు. కామ్రేడ్ బాల మల్లేష్ విద్యార్థి దశ నుండి సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో రెడ్ గార్డుగా, విద్యార్థి, యువజన సమాఖ్యల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, అంచలంచెలుగా ఎదిగి రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా ఎదిగారని గుర్తు చేసుకున్నారు. స్నేహశీలి, సౌమ్యుడు. పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఎంతో వినమ్రతతో ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. కామ్రేడ్ బాల మల్లేష్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర పార్టీకి సానుభూతి తెలిపారు.

**వామపక్ష ఉద్యమానికి తీరని లోటు....**

**కామ్రేడ్ బాల మల్లేష్ అకాల మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు.**

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది. వారి అకాల మరణం పట్ల సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది. బాల మల్లేష్ అకాల మరణం రాష్ట్ర వామపక్ష ఉద్యమానికి,మేడ్చల్ జిల్లా వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు.విద్యార్థి దశ నుండే ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐగా కలిసి వామపక్ష విద్యార్థి సంఘాలుగా ఐక్య కార్యాచరణలు చేసాం. అనంతరం వారు సిపిఐ నుండి మేము సిపిఎం నుండి వామపక్ష ఐక్యతతో ఐక్యంగా అనేక కార్యక్రమాలు, ఉద్యమాలు నిర్వహించామని,కామ్రేడ్ బాల మల్లేష్ నేతృత్వంలో అనేక భూ పోరాటాలు జరిగి పేదలు వేలాదిమంది నివాసాలు ఏర్పాటు చేసుకున్నారన్నారు .










# గంభీర్ చాలా ఖరాఖండి మనిషి

## గంభీర్‌కు మద్దతుగా అజయ్ జడేజా కీలక వ్యాఖ్యలు



టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పనితీరుపై ఇప్పుడే ఓ నిర్ణయానికి రావడం సరైనదని కాదని మాజీ క్రికెటర్ అజయ్ జడేజా అన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు గంభీర్‌పై తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. రాహుల్ ద్రవిడ్ అనంతరం శ్రీలంక పర్యటనతో గంభీర్ కోచ్‌గా బాధ్యతలు అందుకున్న విషయం తెలిసిందే. అయితే కోచ్‌గా గంభీర్ హయాంలో భారత్ కోరుకోని రికార్డులు నమోదు చేసింది.న్యూజిలాండ్ చేతిలో మూడు టెస్టుల సిరీస్‌ను వైట్ వాష్‌కు గురైంది. 91 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్‌కు గురికావడం ఇదే తొలిసారి. అంతేగాక శ్రీలంక పర్యటనలో వన్డే సిరీస్‌ను టీమిండియా 0-2తో కోల్పోయింది. ఈ క్రమంలో గంభీర్ వ్యూహాలు-పనితీరుపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. టెస్టు ఫార్మాట్‌కు కొత్త కోచ్‌ను నియమించాలనే డిమాండ్ వినిపించింది. కానీ ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టులో టీమిండియా 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంతో గంభీర్ విమర్శలు తగ్గాయి. కాగా, గంభీర్‌కు మద్దతుగా అజయ్ జడేజా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆర్నెల్ల కాలంలోనే గంభీర్ పని తీరుపై ఓ అంచనాకు రావడం సరైనది కాదని, అలా చేస్తే అన్యాయమే అని పేర్కొన్నాడు. ఇంత తక్కువ కాలంలో ప్రజలు అతన్ని జడ్జ్ చేయడం సరికాదని తెలిపాడు. ఆటలో కొన్ని దశలు ఉంటాయని, ప్రతి మ్యాచ్‌లో కొన్నిసార్లు గెలుస్తాం, మరికొన్ని సార్లు ఓడిపోతామని తెలిపాడు. అతను చాలా ఖరాఖండి మనిషి అని, ప్రజలు కోరుకునే ఫలితాన్ని సాధిస్తాడని చెప్పాడు. కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి భారత జట్టుతో చేరడం గురించి అజయ్ జడేజా మాట్లాడాడు. రోహిత్ చేరిక టీమిండియాను మరింత బలోపేతం చేస్తుందని అన్నాడు. రోహిత్ నాయకుడు అని, క్లిష్టపరిస్థితుల్లో జట్టుతో తోడుగా నిలిచాడని, ఇప్పుడు గెలుపు బాట పట్టిన జట్టుతోనూ హిట్ మ్యాన్ ఉంటాడని తెలిపాడు. రోహిత్ రాకతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆందోళన చెందట్లేదని, అతను ఎక్కడ బ్యాటింగ్ చేసినా టీమిండియాకు బలమే అని పేర్కొన్నాడు. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్టుకు దూరమైన రోహిత్ రెండో టెస్టు నుంచి టీమిండియాకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.

# 30 బంతుల్లో 70 పరుగుల తుఫాను ఇన్నింగ్స్

## దుబాయ్‌లో దుమ్మురేపిన జానీ బెయిర్‌స్టో



యూఏఈలోని జెద్దాలో జరిగిన ఐపీఎల్ మెగా ఆక్షన్‌లో చాలా మంది స్టార్ ఆటగాళ్లు అమ్ముడుపోని సంగతి తెలిసిందే. ఇందులో జానీ బెయిర్‌స్టో కూడా ఉన్నాడు. ఇంగ్లండ్ జట్టులోని ఈ పవర్ ఫుల్ వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మన్‌ను ఏ జట్టు కూడా వేలం వేయలేదు. ఐపీఎల్ 2019, 2014లో సెంచరీలు చేసినప్పటికీ, ఈ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. తాజాగా, వేలంలో అమ్ముడవ్వని ఈ ప్లేయర్.. ఫ్రాంచైజీలు ఎంత పెద్ద తప్పు చేశాయో నిరూపించాడు. అబుదాబి టీ-10 లీగ్‌లో, జానీ బెయిర్‌స్టో కేవలం 30 బంతుల్లో 70 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో, అతను ఆఫ్ఘన్ స్పిన్నర్ షర్ఫుద్దీన్ అష్రాఫ్ వేసిన ఒక ఓవర్లో మూడు సిక్సర్లు, రెండు ఫోర్ల సహాయంతో 27 పరుగులు చేశాడు. అద్భుతమైన పవర్ హిట్టింగ్‌ను ప్రదర్శిస్తూ, 35 ఏళ్ల అనుభవజ్ఞుడైన ఆటగాడు మైదానంలోని ప్రతి మూలకు షాట్‌లు కొట్టాడు. అబుదాబి టీ10 లీగ్ 28వ మ్యాచ్‌లో అబుదాబి జట్టు మోరిస్‌విల్లే సాంప్ ఆర్మీతో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన సంప్ ఆర్మీ నిర్ణీత 10 ఓవర్లలో బోర్డ్‌పై 109 పరుగులు ఉంచింది. ఆతిథ్య అబుదాబి జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు, జానీ బెయిర్‌స్టో ఈ కీలక బాధ్యత వహించాడు. ప్రతికూల పరిస్థితుల్లో జానీ బెయిర్‌స్టో తన అంతర్గత శక్తిని మేల్కొల్పడంతో.. ఆరో ఓవర్లో లెఫ్టార్మ్ స్పిన్నర్ షర్ఫుద్దీన్ అష్రఫ్‌కు చుక్కలు చూపించాడు. డీప్ మిడ్ వికెట్ మీదుగా బెయిర్‌స్టో రెండు సిక్సర్లు బాదాడు. తర్వాతి బంతికి థర్డ్ మ్యాన్ వైపు ఫోర్ కొట్టి, డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్స్ బాదాడు. ఓవర్ చివరి బంతిని ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్ స్క్వేర్ థర్డ్ మ్యాన్ వైపు మరో ఫోర్ బాదాడు. ఈ విధంగా ఓవర్‌లో మొత్తం 27 పరుగులు పిండుకున్నాడు. దీంతో 6 ఓవర్లలో స్కోరు 54/3గా మారింది. కానీ, 10 ఓవర్లలో జట్టు స్కోరు 106/4లుగా నిలిచింది. దీంతో విజయానికి మూడు పరుగుల దూరంలో ఆగిపోయింది. బెయిర్‌స్టో నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో నిలదొక్కుకోగా, మరో ఎండ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ పరుగులు చేయలేకపోయారు. జానీ బెయిర్‌స్టో 2019 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. టోర్నీలో 50 మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, తొమ్మిది హాఫ్ సెంచరీలతో 1589 పరుగులు చేశాడు. 2019 నుంచి 2021 వరకు, అతను సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో భాగంగా ఉన్నాడు. అక్కడ అతని ఫీజు రూ. 2 కోట్ల 20 లక్షలు. 2022 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ 207 శాతం పెరుగుదలతో 6 కోట్ల 75 లక్షల రూపాయల భారీ మొత్తానికి అతన్ని కొనుగోలు చేసింది. అప్పటి నుంచి అతను ఈ జట్టులో భాగమయ్యాడు. కానీ మెగా వేలానికి ముందు, పంజాబ్ అతనిని నిలుపుకోలేదు. దీంతో ఈ పవర్ హిట్టర్‌పై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు.

# షాజైబ్ ఖాన్ రికార్డు శతకం..

అండర్ 19 ఆసియా కప్ 2024లో భాగంగా శనివారం షార్జా వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో భారత్‌కు పాకిస్థాన్ 282 పరుగుల సవాలైన లక్ష్యం నిర్దేశించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాక్ నిర్ణీత 50 ఓవర్లలలో ఏడు వికెట్లు కోల్పోయి 281 పరుగులు చేసింది. ఓపెనర్ షాజైబ్ ఖాన్ భారీ శతకం సాధించాడు. 147 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో షాజైబ్ అరుదైన రికార్డులు నెలకొల్పాడు. యూత్ వన్డేల్లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన పాకిస్థాన్ బ్యాటర్‌గా షాజైబ్ ఖాన్ రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు కమ్రాన్ గులామ్ (7 సిక్సర్లు) పేరిట ఉండేది. అలాగే యూత్ వన్డేల్లో అత్యధిక స్కోరు సాధించిన ప్లేయర్‌గానూ షాజైబ్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు షామైల్ హుస్సేన్ (150) పేరిట ఉండేది. కాగా, పాకిస్థాన్ శుభారంభం దక్కింది. షాజైబ్ ఖాన్- ఉస్మాన్ ఖాన్ (60బీ 94 బంతుల్లో, 6 ఫోర్లు) తొలి వికెట్‌కు 30.4 ఓవర్లలో 160 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తొలుత నిదానంగా ఆడిన ఈ జోడీ క్రమంగా గేర్ మార్చి వేగంగా పరుగులు చేసింది. ఈ క్రమంలో ఇద్దరు అర్ధశతకాలు సాధించారు. అయితే మరింత ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ఆయుష్ విడదీశాడు. అనంతరం భారత్ బౌలర్లు పుంజుకున్నారు. క్రమంగా వికెట్లు తీశారు. ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో మాత్రం షాజైబ్ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. 100, 150ం మార్క్‌ను అందుకున్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో ఆఖరి ఓవర్‌లో షాజైబ్ వికెట్ కోల్పోయాడు. టీమిండియా బౌలర్లలో సమర్థ్ నాగరాజు మూడు వికెట్లు, ఆయుష్ రెండు, యుధజిత్, కిరణ్ తలో వికెట్ తీశారు. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడుతుండగా.. రెండు గ్రూప్‌లుగా విభజించిన విషయం తెలిసిందే. భారత్, పాకిస్థాన్, జపాన్, యూఏఈతో గ్రూప్-బీలో ఉండగా.. డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్ఘనిస్థాన్, నేపాల్ గ్రూప్-ఏలో ఉన్నాయి.



# భారత ప్లేయర్‌ను చూసి నేర్చుకోండి

## ఆస్ట్రేలియాకు పాంటింగ్ సూచనలు



పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంతో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. అనంతరం కొండంత లక్ష్యాన్ని ఛేదించలేక బ్యాటర్లు చతికిలపడ్డారు. ఈ నేపథ్యంలో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్టులో విజయం సాధించి అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఆధిక్యాన్ని సమం చేయాలని ఆస్ట్రేలియా ఉవ్విళ్లూరుతోంది. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. అయితే రెండో టెస్టు ముంగిట ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్‌కు ఆ దేశ దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ కీలక సూచనలు చేశాడు. విరాట్ కోహ్లి ఆటను చూసి బ్యాటింగ్ చేయాలని అన్నాడు. "పెర్త్ టెస్టులో అందరు బ్యాటర్లలో లబుషేన్ ఎక్కువ తడబడినట్లు అనిపించింది. పటిష్టమైన బౌలింగ్ దళం, కష్టతరమైన వికెట్ అని అర్థం చేసుకోవచ్చు. కానీ అతను సత్తాచాటడానికి ప్రయత్నించాల్సింది. విరాట్ కోహ్లి తన ఆటను నమ్మాడు. తొలి ఇన్నింగ్స్‌లో కంటే రెండో ఇన్నింగ్స్‌లో భిన్నమైన ఆటగాడిగా కనిపించాడు. ప్రత్యర్థిని ఎదుర్కోవడం కంటే తప్పించుకుంటూ తన బలాన్ని నమ్మాడు. లబుషేన్-స్మిత్ కూడా అలానే ఆడాలి. సత్తాచాటడానికి తమ సొంత మార్గాల్ని కనుగొని ఆడాలి. బుమ్రా వంటి బౌలర్లను ఎదుర్కోవడానికి మార్గాలు అన్వేషించాలి. వాళ్లపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించాలి" అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో స్మిత్ బుమ్రా బౌలింగ్‌లో గోల్డెన్ డకౌటవ్వగా, లబుషేన్ 52 బంతులు ఎదుర్కొని 2 పరుగులు చేసి సిరాజ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో లబుషేన్ 5 బంతుల్లో 3 పరుగులు, స్మిత్ 60 బంతుల్లో 17 పరుగులు చేసి బుమ్రా-సిరాజ్ బౌలింగ్‌లో ఔటయ్యారు. మరోవైపు విరాట్ కోహ్లి తొలి ఇన్నింగ్స్‌లో 12 బంతుల్లో 5 పరుగులు చేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో 143 బంతుల్లో అజేయంగా 100 పరుగులు సాధించాడు.

**ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్-నవంబర్ 22-26: తొలి టెస్టు- భారత్ 295 పరుగుల విజయం**

**డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)-డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)**

**డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)-జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).**

# లారా రికార్డును కోహ్లీ బద్దలు కొట్టే ఛాన్స్..

## సరికొత్త చరిత్రకు వేదిక కానున్న అడిలైడ్



ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారత్ విజయంతో ప్రారంభించింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టును 295 పరుగుల తేడాతో ఓడించింది. విరాట్ కోహ్లీ రెండో ఇన్నింగ్స్‌లో 143 బంతుల్లో 30వ టెస్టు సెంచరీ నమోదు చేయడంతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అతను డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ ఓవల్‌లో డే-నైట్ టెస్ట్‌లో కీలకంగా మారనున్నాడు. ఈ క్రమంలో విరాట్ భారీ రికార్డు సాధించేందుకు చేరువలో ఉన్నాడు.పింక్-బాల్ టెస్ట్‌లో మరో 23 పరుగులు చేస్తే.. డే-నైట్ టెస్ట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారతీయ ఆటగాడిగా విరాట్ కోహ్లీ మారనున్నాడు. దీంతో పింక్ బాల్ టెస్టులో 300 పరుగులు చేసిన తొలి భారత ఆటగాడిగా రికార్డులకెక్కనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 277 పరుగులతో నిలిచాడు. రెండో టెస్టులో మరో 102 పరుగులు చేస్తే 611 పరుగులతో పాటు ఈ మైదానంలో టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ ఆటగాడు బ్రియాన్ లారా రికార్డును బ్రేక్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. గ్రేట్ బ్యాట్స్‌మెన్ వివియన్ రిచర్డ్స్ పేరిట ఉన్న 552 పరుగుల రికార్డును బద్దలు కొట్టాలంటే అతనికి ఇంకా 44 పరుగులు కావాల్సి ఉంది. రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా , ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్, అభిమన్యు ఈశ్వరన్, దేవదత్ పడిక్కల్



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..


# సినిమా

01 ఆదివారం డిసెంబర్ 2024



## ఓటీటీలోకి మట్కా

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టార్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టార్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టార్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.



## ప్రశాంత్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ టైటిల్ అదేనా..?

'దేవర' చిత్రంతో అపూర్వ విజయాన్ని అందుకున్నారు ఎన్టీఆర్. ప్రస్తుతం ఆయన హిందీ చిత్రం 'వార్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హృతిక్‌రోషన్ మరో కథానాయకుడిగా నటిస్తున్న ఈ మల్టీస్టారర్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా తర్వాత ప్రశాంత్‌నీల్ డైరెక్ట్ చేయబోయే ప్రాజెక్ట్‌లో జాయిన్ కాబోతున్నారు ఎన్టీఆర్. ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ప్రశాంత్‌నీల్ అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని చెబుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా వెల్లడించనున్నారని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. చిత్ర బృందం కూడా ఇదే టైటిల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ సస్పెన్స్ వీడాలంటే సంక్రాంతి వరకు ఆగాల్సిందే. ఫిబ్రవరి లేదా మార్చిలో షూటింగ్ మొదలుకానుందని సమాచారం.






## సహా వస్తుంది.. గుర్తు పెట్టుకో :నయన

దక్షిణాది సినీరంగంలో నయనతార-ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్-నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. మూడు సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. అక్కడ మొదలైన వివాదం ధనుష్ వరుసగా ఇస్తున్న కోర్టు నోటీసులతో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

## పుష్ప టికెట్ రేట్ల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుష్ప 2 టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్‌లలో, మల్టీప్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది.

డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.20 మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు 18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.




## అందులోకి నా భార్యను లాగొద్దు మీడియాకు రాజ్‌కుంద్రా విజ్ఞప్తి

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సోదాల వార్తలపై రాజ్ కుంద్రా స్పందించారు. కేసుకు సంబంధించి విచారణ జరుగుతోందని.. అందుకు తాను పూర్తిగా సహకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో మీడియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని విషయాల్లో తన భార్య శిల్పా శెట్టి పేరును పదేపదే వాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.

'ఎంతటి సంచలనాత్మకమైనా కేసుల్లో అయినా.. అంతిమ విజయం న్యాయానిదే. నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ సాగుతోంది. దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తున్నాను. సంబంధంలేని అంశాల్లోకి నా భార్య పేరును లాగుతున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. మీడియాకు ఇదే నా విజ్ఞప్తి.. మా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి' అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ కేసు అంశంలో శిల్పా శెట్టిని లాగడంపై ఆమె తరపు లాయర్ కూడా స్పందించారు. శిల్పాకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు అగౌరవపరిచే విధంగా ఫొటోలు, వీడియోలు ఉపయోగించకూడదని మీడియాకు హెచ్చరించారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ఫ్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్‌ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు.



## ఓటీటీలోకి అమరన్



తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రంలో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటించగా.. కమల్ హాసన్, మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written